News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :142 | ఖమ్మం | సోమవారం, జూలై 7, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తెలంగాణలో యూరియా కొరతపై విచారణ జరపాలి



- తెలంగాణలో తీవ్రమైన యూరియా కొరత
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- బ్లాక్ మార్కెట్‌పై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్
- యూరియా బస్తా ధర రూ.325కు పెరిగిందని ఆరోపణ
- కేంద్రం నుంచే సరఫరాలో లోటు జరిగిందంటున్న రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణలో తీవ్రమైన ఎరువుల కొరత నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్టంలో యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందించారు. "సబ్సిడీపై రూ.266.50కి లభించాల్సిన యూరియా బస్తా ధర, ఇప్పుడు రూ.325కి ఎందుకు పెరిగింది? దీనికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు సమాధానం చెప్పాలి" అని ప్రశ్నించారు.

వివరాలు 2లో..



## మా సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాలు గల్లంతు

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్య
- మధిరలో 'ఇందిరమ్మ' మంజూరు పత్రాల పంపిణీ

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో ప్రతిపక్షాలు గల్లంతవుతాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని మూడు మండలాల పరిధిలోని 1544 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు ఆయన ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో 1.10 కోట్ల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు, పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుని వరకు ఏదో ఒక సంక్షేమ పథకాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. భారత రాష్ట్ర సమితి పాలకులు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని పదేళ్లపాటు నిరుపేదలకు ఆశ చూపి వారి ఓట్లు పొందారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం**

ఛిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఒకటి తర్వాత ఒకటిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గం రోజుకు 18 గంటల పాటు పనిచేస్తోందని భట్టి చెప్పారు. ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ.. మొదటి దశలో 4.5 లక్షల ఇళ్లను ఈ ఏడాది నిర్మిస్తున్నామన్నారు. ఇందుకు రూ.22,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని... పేదల ఇళ్ల కోసం ఒక ఏడాదిలో ఇంత పెద్ద మొత్తంలో ఏ రాష్ట్రమూ ఖర్చు చేయడంలేదని వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'కన్నెపల్లి' మోటార్లు ఎందుకు ప్రారంభించరు?

- అక్కడ కనీస స్థాయి కంటే రెండున్నర మీటర్ల ఎక్కువ ఎత్తులో నీళ్లున్నాయి
- ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటే.. కేసీఆర్ నాయకత్వంలో లక్షల మంది రైతులతో అక్కడికి కదులుతాం
- సర్కారుకు మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరిక



కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద కనీస నీరు తీసుకునే స్థాయి(మినిమం డ్రాడౌన్ లెవెల్-ఎండీడీఎల్) కంటే రెండున్నర మీటర్ల ఎక్కువ ఎత్తులో నీళ్లున్నా మోటార్లను ఎందుకు ఆన్ చేయడం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేడిగడ్డ మరమ్మతులతో సంబంధం లేకుండా కన్నెపల్లి నుంచి నీళ్లు తీసుకోవడానికి అవకాశాలున్నాయన్నారు. ఓవైపు సాగునీటి కోసం రైతాంగం అల్లాడుతుంటే.. ప్రభుత్వం ఉదాసీనంగా ఉండటం తగదని హితవు పలికారు. రైతులను ఆదుకోవడానికి తక్షణమే పంప్‌హౌస్ మోటార్లను ప్రభుత్వం ప్రారంభిస్తుందా, లేదంటే రైతులే ఉద్యమంగా వెళ్లి ఆన్ చేసుకోవాలా? అని నిలదీశారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే.. కేసీఆర్ నాయకత్వంలో అన్ని జిల్లాల నుంచి లక్షల మంది రైతులతో పంప్‌హౌస్‌కి తరలివెళ్లి మోటార్లను ప్రారంభిస్తామని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి నేతలు వేముల

వివరాలు 2లో..

## రియల్ ఎస్టేట్ వివాదంలో మహేశ్ బాబు..

### విచారణకు హాజరుకావాలని వినియోగదారుల కమిషన్ నోటీసులు



- ఓ రియల్ ఎస్టేట్ సంస్థ మోసం కేసులో నటుడు మహేశ్ బాబుకు నోటీసులు
- రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ జారీ చేసిన ఆదేశాలు
- సాయి సూర్య డెవలపర్స్ సంస్థ, దాని యజమానితో పాటు మహేశ్‌ను ప్రతివాదిగా చేర్చిన బాధితులు
- మహేశ్ ఫొటోతో ఉన్న బ్రోచర్ చూసి మోసపోయామని ఫిర్యాదులో వెల్లడి
- సోమవారం విచారణకు హాజరు కావాలని ముగ్గురికీ కమిషన్ ఆదేశం

సినీ నటుడు మహేశ్ బాబుకు ఓ రియల్ ఎస్టేట్ వివాదంలో చిక్కులు ఎదురయ్యాయి. ఓ సంస్థకు ప్రచారకర్తగా వ్యవహరించినందుకు గాను, రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఓ రియల్ ఎస్టేట్ సంస్థ చేసిన మోసానికి సంబంధించి దాఖలైన ఫిర్యాదులో మహేశ్ బాబు పేరును మూడో ప్రతివాదిగా చేర్చారు. వివరాల్లోకి వెళితే... హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యురాలు, మరో వ్యక్తి కలిసి 'మెస్సర్స్ సాయి సూర్య డెవలపర్స్' అనే సంస్థపై వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. బాలాపూర్ గ్రామంలో ఆ సంస్థ వేసిన వెంచర్‌లో చెరో ప్లాట్ కొనుగోలు

వివరాలు 2లో..

## మాజీ సీజేఐ చంద్రచూడ్ అధికారిక నివాసాన్ని వెంటనే ఖాళీ చేయించండి




- మాజీ సీజేఐ బంగ్లా వివాదం.. ఖాళీ చేయించాలంటూ కేంద్రానికి సుప్రీంకోర్టు లేఖ
- పదవీ విరమణ తర్వాత గడువు ముగిసినా నివాసం వీడని వైనం
- ప్రత్యేక అవసరాలున్న కుమార్తెల వల్లే ఆలస్యమైందని చంద్రచూడ్ వివరణ
- ప్రత్యామ్నాయ వసతి సిద్ధమవగానే మారిపోతానని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## కోటి ఇళ్లకు ఇంటర్నెట్ లక్ష్యం

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



టి ఫైబర్ ద్వారా తమ ప్రభుత్వం కోటి ఇళ్లకు ఇంటర్నెట్ కనెక్షన్ అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో

వివరాలు 2లో..

## పాశమైలారం పేలుడు ఘటన.. 41కి చేరిన మృతుల సంఖ్య

- పాశమైలారం సిగాచీ పేలుడు ఘటనలో పెరిగిన మృతుల సంఖ్య
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి
- మృతుల సంఖ్య 41కి చేరినట్లు అధికారుల వెల్లడి
- ఇప్పటి వరకు లభ్యం కాని 9 మంది ఆచూకీ
- కొనసాగుతున్న శిథిలాల తొలగింపు పనులు

వివరాలు 2లో..

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమ లో జరిగిన ఘోర అగ్నిప్రమాద ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి చేరినట్లు అధికారులు తెలిపారు. ఈ పరిణామం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే.. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి



## కన్నుల పండుగగా బోనాల వేడుక.. బోనమెత్తి మొక్కు తీర్చుకున్న మంత్రి సురేఖ



వరంగల్‌లో బీరన్న బోనాల వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. మంత్రి కొండా సురేఖ బోనాల వేడుకకు హాజరయ్యారు. బోనమెత్తి ఆమె మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. వరంగల్?లో తొలి బోనం బీరన్నకే కావడం సంతోషంగా ఉందన్నారు. బోనం ఎత్తడం ఒక ప్రత్యేకత అయితే.. ఇక్కడ గొర్రెను కురమ పూజారులు గావ్ పట్టడం మరో ప్రత్యేకత అన్నారు. రాష్ట్రంలో మొదటి బోనం వరంగల్ భద్రకాలిదే అనుకున్నా.. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సంకల్పం ఆగిందన్నారు. సోషల్ మీడియా ప్రచారం ఆ అంశంపై ప్రభావం చూపించిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బోనాల జాతరకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందుతున్నాయని తెలిపారు.

వివరాలు 2లో..

## 11 ఏళ్లలో కేంద్రం తెలంగాణకు ఏం చేసింది?



కేంద్రంలో మోదీ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర నష్టం చేస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఓవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో, మరోవైపు విభజన హామీల్ని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజల్ని మోసం చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డికి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు శనివారం రాసిన లేఖపై పొన్నం స్పందించారు. 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్రం తెలంగాణకు ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు రామచందర్‌రావుకు ఆదివారం లేఖ రాశారు.

వివరాలు 2లో..

# మాజీ సీజేఐ చంద్రచూడ్ అధికారిక నివాసాన్ని వెంటనే ఖాళీ చేయించండి

భారత న్యాయవ్యవస్థలో మునుపెన్నడూ లేని విధంగా ఒక అసాధారణ పరిణామం చోటుచేసుకుంది. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్, పదవీ విరమణ తర్వాత కూడా అధికా రిక నివాసాన్ని ఖాళీ చేయకపోవడంతో
సుప్రీం కోర్టు యంత్రాంగం తీవ్రంగా స్పందించింది. గడువు ముగిసినా ఆయన ఇంకా అక్కడే ఉంటున్నారని, ఆ బంగ్లాను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా లేఖ రాసింది. వివరాల్లోకి వెళితే.. ఢిల్లీలోని కృష్ణా మీనన్ మార్గ్‌లో ఉన్న 5వ నంబర్ బంగ్లాను భారత ప్రధాన న్యాయమూర్తికి కేటాయిస్తారు. 2024 నవంబర్‌లో పదవీ విరమణ చేసిన జస్టిస్ చంద్రచూడ్, ఇప్పటికీ అదే బంగ్లాలో నివాసం ఉంటున్నారు. నిబంధనల ప్రకారం పదవీ విరమణ తర్వాత ఆరు నెలల గడువు ఈ ఏడాది మే 10తోనే ముగిసింది. ప్రత్యేక అనుమతితో మే 31 వరకు పొడిగించినా ఆయన బంగ్లాను ఖాళీ చేయలేదు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు యంత్రాంగం జులై 1న కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖ రాసింది. "జస్టిస్ చంద్రచూడ్ నుంచి బంగ్లాను తక్షణమే స్వాధీనం చేసుకోండి. ఆయనకు ఇచ్చిన అనుమతి గడువు ముగిసింది" అని ఆ లేఖలో స్పష్టంగా పేర్కొంది.ఈ వివాదంపై జస్టిస్ చంద్రచూడ్ స్పందించారు. తప్పనిసరి వ్యక్తిగత కారణాల వల్లే ఆలస్యమైందని, ఈ విషయం సుప్రీంకోర్టు యంత్రాంగానికి కూడా తెలుసని ఆయన వివరించారు. "నాకు ప్రత్యేక అవసరాలున్న ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారి ఆరోగ్య పరిస్థితి (నెమాలిన్ మయోపతి) కారణంగా వారికి అనువైన ఇల్లు చూసుకోవడానికి కొంత సమయం పట్టింది. ప్రభుత్వం నాకు ప్రత్యామ్నాయ వసతి కేటాయించింది. కానీ ఆ ఇల్లు చాలాకాలంగా మూసి ఉండటంతో
మరమ్మతులు జరుగుతున్నాయి. అవి పూర్తయిన మరుక్షణమే నేను మారిపోతాను" అని ఆయన తెలిపారు.తాను అత్యున్నత పదవిలో పనిచేశానని, తన బాధ్యతలు తనకు పూర్తిగా తెలుసని జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. మరికొన్ని రోజుల్లోనే ఈ సమస్య పరిష్కారమవుతుందని ఆయన హామీ ఇచ్చారు. అయితే, సుప్రీంకోర్టు పరిపాలన విభాగం స్వయంగా ఒక మాజీ సీజేఐ నివాసం ఖాళీ చేయించడం కోసం ప్రభుత్వానికి లేఖ రాయడం మాత్రం ఇదే ప్రథమం కావడంతో ఈ విషయం ప్రాధాన్యత సంతరించుకుంది.

# 'కన్నెపల్లి' మోటార్లు ఎందుకు ప్రారంభించరు?

- **మొదటి పేజీ తరువాయి**

ప్రశాంత్‌రెడ్డి, మధుసూదనాచారి, కల్వకుంట్ల సంజయ్, సత్యవతి రాథోడ్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, పద్మా దేవేందర్‌రెడ్డి, దేవిప్రసాద్ తదితరులతో కలిసి ఆదివారం హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులున్నాయి. సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. విత్తనాలు వేసే, వేసినవి మొలకెత్తే పరిస్థితులు లేవు. చాలాచోట్ల ప్రాజెక్టుల కింద నారుమళ్లు పోయాలా, వద్దా? అని ఆలోచిస్తున్నారు. భూగర్భజలాలు రోజురోజుకు అడుగంటుతున్నాయి. వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే.. సాగునీటికే కాదు, పలు జిల్లాల్లో తాగునీటికీ ఇబ్బందులు ఎదురవుతాయి. మహారాష్ట్ర, కర్ణాటకల్లో వర్షాలు కురవడం వల్ల కృష్ణా, గోదావరి నదుల్లో మే నెలలోనే వరదలొచ్చాయి. వరదను ఒడిసిపట్టి.. ఎక్కడికక్కడ ప్రాజెక్టుల్లో మోటార్లు ఆన్ చేసి.. రిజర్వాయర్లు, చెరువులు, చెక్‌డ్యాములు నింపుకోవాల్సిందిపోయి.. ప్రభుత్వం చోద్యం చూస్తోంది. ముఖ్యమంత్రి, మంత్రులు భారత రాష్ట్ర సమితిపై బురద చల్లడంలో పోటీపడుతున్నారు. కరవును పారదోలే కాళేశ్వరం ప్రాజెక్టును.. కేసీఆర్‌పై కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనబెడుతోంది. భారత రాష్ట్ర సమితిపై కోపముంటే.. మాపై కక్ష సాధించండి. రైతులకు ఎందుకు శిక్ష వేస్తున్నారు?

**నీళ్ల విలువ తెలియని నాయకుడు రేవంత్**

నీళ్ల విలువ తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉంటే.. వాటిని మళ్లించుకునే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటారు. కానీ, రేవంత్‌రెడ్డి నీళ్ల విలువ తెలియని నాయకుడు. వరద వచ్చి నెల రోజులు దాటినా మోటార్లను ప్రారంభించలేదు. కళ్ల ముందు నుంచి నీళ్లు పోతోంటే పట్టించుకోని ప్రభుత్వం తీరు.. నేరపూరిత నిర్లక్ష్యం కిందికే వస్తుంది. మేడిగడ్డలో రెండు పియర్స్ కుంగాయనే సాకుతో ప్రభుత్వం దాన్ని పక్కనబెట్టింది. అయితే మేడిగడ్డతో సంబంధం లేకుండా కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీళ్లు తీసుకునే అవకాశముంది. మేడిగడ్డ దగ్గర ప్రస్తుతం 73,600 క్యూసెక్కుల నీళ్లు ప్రవహిస్తున్నాయి. కన్నెపల్లి పంప్‌హౌస్ మినిమం డ్రాడౌన్ లెవెల్(ఎండీడీఎల్) 93.5 మీటర్లు. ఇప్పుడు నదీ ప్రవాహస్థాయి 96 మీటర్ల ఎత్తులో ఉంది. అంటే ఎండీడీఎల్ కంటే రెండున్నర మీటర్ల ఎక్కువ ఎత్తులో నీళ్లు పోతున్నాయి. రోజుకు రెండు టీఎంసీలు తీసుకునే అవకాశముంది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై శాసనమండలిలో ఎమ్మెల్సీ కోదండరాం అడిగిన ప్రశ్నకు ఆ రెండు బ్యారేజీలూ బాగున్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానమిచ్చారు. అన్నారం, సుందిళ్ల, కన్నెపల్లి పంప్‌హౌస్ లక్షణంగా పనిచేస్తున్నప్పుడు.. బటన్ నొక్కి నీళ్లు తీసుకోవడంలో నిర్లక్ష్యమెందుకు? ఈరోజు కాళేశ్వరం మోటార్లు ప్రారంభిస్తే.. 15 జిల్లాలకు నీళ్లొచ్చే అవకాశముంది. వెంటనే మోటార్లు ప్రారంభించి.. రిజర్వాయర్లు నింపి.. పంటకు నీళ్లివ్వాలని డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే ప్రభుత్వాన్ని విడిచిపెట్టం. ప్రజా బలమేంటో చూపిస్తాం.

**పాలమూరు రైతుల కడుపు కొడుతున్నారు**

కృష్ణా నదిలోనూ ఇదే పరిస్థితి. తాను పాలమూరు బిడ్డనని ముఖ్యమంత్రి పదేపదే చెబుతుంటారు. కానీ, పాలమూరు రైతుల కడుపు కొడుతున్నారు. శ్రీశైలంలో మే 30న వరద వచ్చింది. ఇప్పటివరకు కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయలేదు. నాటి తెదేపా, కాంగ్రెస్ ప్రభుత్వాలు కల్వకుర్తి ప్రాజెక్టును పట్టించుకోకపోతే.. కేసీఆర్ వచ్చిన వెంటనే పనులు పూర్తి చేసి.. మూడు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చారు. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. చంద్రబాబు కోసం 65 టీఎంసీలను రేవంత్‌రెడ్డి ధారాదత్తం చేశారు. ఈ ఏడాది కూడా వరద నీరు ముందే వచ్చినా.. మోటార్లు ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోంది. వెంటనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయకపోతే.. మహబూబ్‌నగర్ భారత రాష్ట్ర సమితి నాయకులు వేల మంది రైతులతో కలసి ప్రాజెక్టు వద్దకెళ్లి.. మోటార్లు ప్రారంభించే పరిస్థితి వస్తుంది" అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# కోటి ఇళ్లకు ఇంటర్నెట్ లక్ష్యం

- **మొదటి పేజీ తరువాయి**

ఇంటర్నెట్ సేవలు అందించడం ద్వారా.. అంతర్జాతీయ విజ్ఞానాన్ని విద్యార్థులు పొందడం ఆనందంగా ఉందని ఏఐ సంబంధిత సంస్థ 'పెర్‌ప్లెక్సిటీ' సహ వ్యవస్థాపకుడు, సీఈఓ అరవింద్ శ్రీనివాస్ 'ఎక్స్'లో ఇటీవల స్పందించారు. రీసెర్చ్ అసిస్టెంట్‌ను వాయిస్ మోడ్ ద్వారా ప్రశ్నలు అడిగి, సందేహాలు నివృత్తి చేసుకుంటూ.. పాఠ్యపుస్తకాలకు మించి విజ్ఞానాన్ని తెలుసుకుంటున్నారని.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి శ్రీధర్‌బాబు కూడా అరవింద్ శ్రీనివాస్‌కు ధన్యవాదాలు చెబుతూ 'ఎక్స్'లో ఆదివారం ప్రతిస్పందించారు. "గత ఆగస్టులో నేను అరవింద్ శ్రీనివాస్‌ను కలిశాను. రాష్ట్ర ప్రభుత్వం కృత్రిమ మేధ (ఏఐ)కి ఇస్తున్న ప్రాధాన్యాన్ని వివరించాను. తెలంగాణ ప్రభుత్వం టి ఫైబర్ ద్వారా మారుమూల పల్లెల్లోనూ ఇంటర్నెట్ సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని వివరించాను. మా ప్రభుత్వ కృషి వల్ల అడవి శ్రీరామపూర్ (హైదరాబాద్ నుంచి 230 కి.మీ. దూరం) లాంటి మారుమూల గ్రామాల్లోని విద్యార్థులు కూడా 'పెర్‌ప్లిక్సిటీ.ఏఐ' వంటి సిలికాన్ వ్యాలీ-గ్రేడ్ టెక్నాలజీలను యాక్సెస్ చేయగలుగుతున్నారు. డిజిటలీకరణలో గ్రామీణ-పట్టణ అంతరాన్ని తగ్గించడానికి తెలంగాణ కట్టుబడి ఉంది. మా పురోగతిని వేగవంతం చేయడంలో మాతో కలిసి పనిచేయాలని ఆహ్వానిస్తున్నా" అని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# పాప చనిపోయాక ఏమీ తెలీనట్టు ఆసుపత్రికి.. కోరుట్ల చిన్నారి పిన్ని మమత వీడియో బయటకి !



కోరుట్ల: జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగిన చిన్నారి హత్య కేసులో నిందితురాలిగా భావిస్తున్న ఆ పాప పిన్ని మమత.. పాప చనిపోయిన తర్వాత ఏమీ తెలియనట్లుగా కుటుంబ సభ్యులతో పాటు ఆసుపత్రికి వెళ్ళింది. ఇందుకు సంబంధించిన వీడియో బయటికొచ్చింది. ఆ వీడియోలో కుటుంబ సభ్యులతో కలిసి బాధపడుతున్నట్టుగా మమత కనిపించడం కొసమెరుపు. కోరుట్లలో హత్యకు గురైన చిన్నారి హితీక్ష అంతిమ యాత్రకు స్థానికులు పెద్ద సంఖ్యలో భాగం కావడం గమనార్హం. చిన్నారి హత్య కేసు దర్యాప్తును పోలీసులు స్పీడప్ చేశారు. ఇంటి పోరుతోనే పాపను హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. శనివారం రాత్రి నుంచి పాప చిన్నమ్మ మమతను పోలీసులు విచారిస్తున్నారు. కోరుట్ల ఆదర్శ్ నగర్ కాలనీలోని రామ్, నవీన దంపతుల కూతురు, ఐదేళ్ల చిన్నారి హితీక్షను గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. పాప తండ్రి రామ్, బాబాయ్ లక్ష్మణ్ కవలపిల్లలు. పాప తండ్రి రామ్?తో పాటు ఆ చిన్నారి తాత, బాబాయ్ కూడా దుబాయ్?లో ఉంటున్నారు. రామ్?కు ఏడు సంవత్సరాల బాబు, ఐదేళ్ల హితీక్ష ఉన్నారు. లక్ష్మణ్?కు ఇద్దరు ఆడ పిల్లలు.
ఇంట్లో తల్లి, నానమ్మ, పిన్నితో పాప హితీక్ష ఉంటోంది. శనివారం సాయంత్రం హితిక్ష తోటి పిల్లలతో కలిసి ఇంటిముందు దాగుడుమూతల ఆట ఆడుతూ.. దాచుకునే క్రమంలో పక్కింట్లోకి వెళ్లింది. ఆ తర్వాత చిన్నారి కనిపించలేదు. పాప కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు ఎంత వెతికినా జాడ తెలియలేదు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లిన పోలీసులు ఓ ఇంట్లో పరిశీలించగా.. బాత్రూమ్?లో రక్తపు మడుగులో హితిక్ష డెడ్ బాడీ కనిపించింది. చిన్నారి గొంతు కోసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఒక్క మమత మాత్రమే ఈ చిన్నారిని హత్య చేసిందా (లేదా) పాప హత్యకు ఎవరైనా సహకరించారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పాశమైలారం పేలుడు ఘటన.. 41కి చేరిన మృతుల సంఖ్య

- **మొదటి పేజీ తరువాయి**

ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జితేందర్ అనే వ్యక్తి ఆదివారం మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగింది. మరోవైపు, శిథిలాల కింద లభించిన మరో మృతదేహం వివరాలను అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంలో గల్లంతైన మరో తొమ్మిది మంది ఆచూకీ ఇప్పటికీ లభించకపోవడం కుటుంబ సభ్యులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పేలుడు ధాటికి కుప్పకూలిన భవన శిథిలాలను తొలగించే పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. తమ వారి జాడ తెలియకపోవడంతో కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి.

## తెలంగాణలో యూరియా కొరతపై విచారణ జరపాలి

- **మొదటి పేజీ తరువాయి**

ఈ కృత్రిమ కొరతను ఎవరు సృష్టిస్తున్నారు? తెర వెనుక ఉండి ఈ బ్లాక్ మార్కెట్ దందాను నడిపిస్తున్నదెవరు? అని నిలదీశారు. ఆధార్ కార్డు తప్పనిసరి చేసినా రైతులకు కనీసం ఒక్క బస్తా యూరియా కూడా ఇవ్వలేని దుస్థితి ఎందుకొచ్చిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలను అమలు చేయడంలో విఫలమైందని కేటీఆర్ విమర్శించారు.
మరోవైపు, ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోంది. రాష్ట్రంలో 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఈ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత వారమే కేంద్రానికి లేఖ రాశారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను తెలంగాణకు 5 లక్షల టన్నుల యూరియాను కేటాయించిన కేంద్రం, కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. తక్షణమే మిగిలిన కోటాను విడుదల చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కోరారు. అలాగే, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కూడా లేఖలు రాసి, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రియల్ ఎస్టేట్ వివాదంలో మహేశ్ బాబు.. విచారణకు హాజరుకావాలని వినియోగదారుల కమిషన్ నోటీసులు

- **మొదటి పేజీ తరువాయి**

చేసేందుకు రూ. 34.80 లక్షలు చెల్లించినట్లు వారు తమ ఫిర్యాదులో తెలిపారు.సదరు సంస్థకు మహేశ్ బాబు ప్రచారకర్తగా ఉన్నారని, ఆయన ఫొటోతో ఉన్న బ్రోచర్‌లోని ఆకర్షణీయమైన హామీలు, అన్ని అనుమతులు ఉన్నాయన్న మాటలు నమ్మి తాము డబ్బు చెల్లించామని బాధితులు పేర్కొన్నారు. అయితే, ఆ తర్వాత అక్కడ ఎలాంటి లేఅవుట్ లేదని తెలుసుకుని, తాము మోసపోయామని గ్రహించారు. తమ డబ్బును తిరిగి ఇవ్వాలని సంస్థ యజమాని కంచర్ల సతీశ్ చంద్రగుప్తాను కోరగా, ఆయన అతికష్టం మీద వాయిదాల పద్ధతిలో కేవలం రూ. 15 లక్షలు మాత్రమే తిరిగిచ్చారని వాపోయారు.మిగిలిన డబ్బు కోసం ఒత్తిడి చేయగా, యజమాని ముఖం చాటేయడంతో బాధితులు కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ కేసులో సదరు సంస్థను, దాని యజమానిని, ప్రచారకర్తగా ఉన్న మహేశ్ బాబును ప్రతివాదులుగా చేర్చారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన కమిషన్, ఈ కేసుకు సంబంధించి సోమవారం విచారణకు హాజరు కావాలని ముగ్గురికీ నోటీసులు పంపింది.

## మోటార్లు ఎప్పుడు ఆన్ చేయాలో మాకు తెలుసు

- **మొదటి పేజీ తరువాయి**

నమ్మాల్సిన అవసరంలేదు కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటి విడుదలపై హరీశ్‌రావు కల్లబొల్లి మాటలు నమ్మాల్సిన అవసరం మాకు లేదు. గతంలో మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లికి లిఫ్ట్ చేసిన 160 టీఎంసీలలో దాదాపు 57 టీఎంసీల నీళ్లు మళ్లీ గేట్లు ఎత్తి సముద్రంలోకి వదిలి ప్రజాధనాన్ని వృథా చేసిన విషయం మరిచిపోయారా? కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసిన ప్రకారం మేడిగడ్డ దగ్గర కన్నెపల్లి పంపుహౌస్ నుంచి నీటిని లిఫ్ట్ చేసి అన్నారం.., అక్కడి నుంచి సుందిళ్లకు నీటిని ఎత్తిపోయాలి. ఆ మూడు బ్యారేజీలు తప్పుడు సాంకేతిక పరిజ్ఞానం, ఆకృతితో గత ప్రభుత్వం నిర్మించింది. ఈ బ్యారేజీలు ప్రమాదకరంగా ఉన్నాయని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించింది. భారత రాష్ట్ర సమితి అసమర్థత, నిర్లక్ష్యంతో మేడిగడ్డ కుంగిపోయింది. అన్నారం, సుందిళ్ల ప్రమాదకరంగా మారాయి. ఎన్‌డీఎస్‌ఏ సలహాలు, సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులపై తగిన నిర్ణయం తీసుకుంటుంది. కృష్ణా జలాలను ఏపీ అక్రమంగా తరలించడం వెనక నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ కుట్ర బయటపడింది. పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచడం, రాయలసీమ ఎత్తిపోతల ద్వారా నీటిని ఏపీ మళ్లించుకునే కుట్రలకు భారత రాష్ట్ర సమితి చాటుగా సహకరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాతి. దేశ చరిత్రలో ఒకే ఏడాది 283 లక్షల టన్నుల ధాన్యం సాధించిన రికార్డు మా సర్కారుది. ఇప్పటికైనా హరీశ్‌రావు అబద్ధాలు మాట్లాడటం మానుకోవాలి" అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## 11 ఏళ్లలో కేంద్రం తెలంగాణకు ఏం చేసింది?

- **మొదటి పేజీ తరువాయి**

"ఐటీఐఆర్‌ను రద్దు చేసి యువతకు ఉద్యోగాలు రాకుండా అన్యాయం చేశారు. మూసీ ప్రక్షాళనకు రూపాయి నిధులిచ్చారా? 60 ఏళ్లు దాటిన సన్న, చిన్నకారు రైతులకు పింఛన్లు ఇస్తామని 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నేటికీ ఎందుకు అమలు చేయలేదు? పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని పెంచుతామన్న హామీని అమలు చేయలేదు. తెలంగాణ నుంచి భాజపా ఎంపీలు ఎనిమిది మంది ఉన్నారు. వారిలో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నా.. ఏం సాధించారు? రైళ్లలో రాయితీల్ని ఎత్తేశారు. 11 ఏళ్లలో దేశంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని దుస్థితి మీది కాదా?" అని పొన్నం ప్రశ్నించారు. గంగా ప్రక్షాళన కోసం కేంద్రం 8 ఏళ్లలో రూ.10,792 కోట్లు మంజూరు చేసిందని, మరో 36నదుల ప్రక్షాళనకు రూ.6 వేల కోట్ల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినా అందులో మూసీ లేదని ఆక్షేపించారు.

## జాతీయస్థాయి అండర్ 18 రగ్బీపోటీలకు మెదక్ జిల్లా నుండి బాలికలు బాలురు



**జులై 06 (సీ కే న్యూస్) చేగుంట**:నిన్న సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 18 బాలబాలికల రగ్బీ పోటీల సెలక్షన్స్ లో మెదక్ జిల్లా నుండి ఏడుగురు క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కర్ణం గణేష్ రవికుమార్, మల్లీశ్వరి తెలిపారు. ఎంపికైన వారిలో చేగుంట మండలకేంద్రం లోని ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ కు చెందిన నందిని,దీపిక, సంపూర్ణ, మరియు స్టాండ్ బై గా అంకిత ఉన్నారు.బాలుర విభాగంలో తూప్రాన్ లోని బాలుర గురుకుల కళాశాల చెందిన విష్ణు శ్రీ చరణ్, రాకేష్,ఉండదా కార్తీక్ స్టాండ్ బై గా సెలెక్ట్ అయ్యాడు. బాలికల పోటీలు ఈనెల 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో జరిగే జాతీయస్థాయి రగ్బీ పోటీలలో పాల్గొంటారని,అలాగే బాలురు ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు డెహ్రాడూన్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు మెదక్ జిల్లా టీంకు కోచులుగా నవీన్, రంగీలా వ్యవహరించారు. మెదక్ జిల్లా నుంచి క్రీడాకారులు ఎంపికైనందుకు చేగుంట స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ సుమతి రజిత తూప్రాన్ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపల్ తారాసింగ్ హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేయలేరు.

● సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 06,** తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 45 లక్షల పైచిలుకు ఉన్న లంబాడి బిడ్డలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించకుండా లంబాడి బిడ్డలను అణిచివేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాని కి సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు, సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని అడ్డుకుంటామని హెచ్చరించడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులను ముందస్తుగా జిల్లా కేంద్రంలో చుంచుపల్లి మండల పోలీసులు పోస్ట్ ఆఫీస్ సెంటర్ యందు అరెస్ట్ చేశారు. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న సేవాలాల్ సేన నాయకులను అన్ని పోలీస్ స్టేషన్లో అక్రమ అరెస్టు చేయడం జరిగింది, అక్రమంగా అరెస్టు చేసిన సేవాలాల్ సేన సైనికులను వెంటనే విడుదల చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్పారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బంజారాలను కేవలం ఓట్ల గానే వాడుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు ఈ తెలంగాణ రాష్ట్రంలో బంజారాల కు మంత్రి పదవి వెంటనే ఇవ్వకపోతే దశలవారీగా ఉద్యమాలు చేస్తమనీ హెచ్చరించారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారాలను గుర్తించి వెంటనే మంత్రి పదవిని కేటాయించాలని లేనిపక్షంలో సేవాలాల్ సేన ఆధ్వర్యం లో రాష్ట్ర సచివాలయాన్ని లో ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ని ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లాలో అక్రమంగా అరెస్టు అయిన వారిలో భూక్యా రవి రాథోడ్ సేవాలాల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపలా లాలూ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ లను అరెస్టు చేశారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో బియ్యం అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 06,**బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణ సాగర్ గ్రామానికి చెందిన కొమరం రాముడు అమ్మగారు కొమరం ఆదెమ్మ ఇటీవల మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న పిల్లి రవివర్మ కొమరం రాముడు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఆదివారం మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్, పిల్లి రవివర్మ, ఆధ్వర్యంలో నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు 75 కేజీల బియ్యం బ్యాగులను తమ వంతు సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు పిల్లి రవివర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన గడ్డల గౌతమ్, గుగులోత్ మధు వర్మ, ఎస్.కె ఫయాజ్,పెరుమళ్ళ సురేష్, బి ర్ స్ మాజీ వార్డ్ నెంబర్ ఉసిల్ల రాజేష్, బత్తుల రమేష్, కాష్మల్ల రవిబాబు, గొర్రె ముచ్చు శ్రీకాంత్ ల సహకారంతో బియ్యంను అందజేశామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. తనకు సహకరించి ముందుండి నడిపిస్తున్న ప్రతి ఒక్కరికి స్నేహితులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు పిల్లి రవి వర్మ తెలియజేశారు

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి. ఎస్ఎఫ్ఐ.

- విద్యాశాఖ మంత్రిని నియమించాలి.
- భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కి ఎస్ఎఫ్ఐ బృందం వినతి పత్రం.
- ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 06,**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ అలాగే బెస్ట్ అవైలబుల్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని స్థానిక భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావుకి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ అధ్యక్షతన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు గారి స్పందన:లి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూస్తానని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమం అనంతర ఈసందర్భంగా యస్. భూపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి 8,158 కోట్ల రూపాయల పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్స్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యార్థుల దగ్గర నుండి కాలేజ్ యాజమాన్యాలు బలవంతంగా ఫీజులు కట్టాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తూ పెండింగ్ ఫీజులను బలవంతపు వసూలు చేస్తున్నారని అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం మీద ఏమాత్రం ప్రేమ లేదని వారు అన్నారు. రాష్ట్రంలో 13 లక్షల మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్లాలంటే సర్టిఫికెట్ల కోసం కాలేజ్ చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కొన్ని కళాశాలలో ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రినీ నియమించటకపోవడం సిగ్గుచేటని అలాగే విద్యారంగంలో అనేక సమస్యలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్,చందు వర్ధన్, దేవ, తదితరులు పాల్గొన్నారు

## కార్మిక వాడలలో సమ్మె ప్రచారాన్ని నిర్వహించాలి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 06,** కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఈనెల తొమ్మిదో తారీఖున దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మె యొక్క ప్రచారాన్ని ప్రతి కార్మిక వాడలో విస్తృతంగా నిర్వహించాలని ప్రతి కార్మిక కుటుంబం సార్వత్రిక సమ్మెలో భాగస్వాములు అయ్యేలా ఆయా సంఘాల నాయకులు కృషి చేయాలని శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అనుకోజు మధుసూదనాచారి అప్పారి రాము లు కోరారు. ఆదివారం పట్టణంలోని కార్పెంటర్స్ నివాస ప్రాంతాలకు యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వెళ్లి కార్పెంటర్స్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సమ్మె యొక్క ప్రాధాన్యతను వారు వివరించారు. ఈ సందర్భంగా అప్పారి రాము మధుసూదనాచారి లు మాట్లాడుతూ ఈ సమ్మె జీతాల కోసమో బత్యాల కోసమో కాదని కార్మికుల జీవితాలు నిలబెట్టుకో ఉండేందుకు హక్కులను కాపాడుకునేందుకు నిర్వహిస్తున్న సమ్మె అని అన్నారు. కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో రేవంత్ సర్కార్ కూడా పాటిస్తుందని ఆరోపించారు. పక్క రాష్ట్రం పనిగట్టల సవరణ చట్టాన్ని అమలుపరుస్తూ 12 గంటల పని విధానాన్ని కొనసాగిస్తుందని తెలంగాణ ప్రభుత్వం కూడా ఇకపై పది గంటల పని విధానాన్ని కొనసాగిస్తామని స్వయాన ముఖ్యమంత్రి తెలపటం కార్మికుల హక్కులను కాలరాయటమేనని అన్నారు. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో కుటుంబాలను వెల్లదీస్తున్న కార్మికులు పనిగంటలను పెంచితే వారి ఆరోగ్య పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కార్మికుల హక్కుల కాలరాసేందుకే చట్టాల స్థానంలో కోడ్లను తీసుకొస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో 9వ తారీఖున జరిగే సార్వత్రిక సమ్మె అత్యంత ప్రాధాన్యతతో కూడుకుందని ప్రతి కార్పెంటర్ తన కుటుంబ సభ్యులతో కలిసి సమ్మెలో పాల్గొనటమే కాకుండా పట్టణంలో జరిగే మహా ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాట్ల శ్రీనివాసరావు బుద్ధోజు శ్రీను గౌరవ అధ్యక్షులు నరసింహ చారి ఇలా సత్య నారాయణ అనుకోజు శివ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ప్రవేట్ విద్యాసంస్థలపై చర్యలు శూన్యం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై 06,** భద్రాచలం పట్టణంలో డివికె భవనంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పి డి ఎస్ యు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు దండగుల రామ్ చరణ్ పాల్గొని మాట్లాడుతూ కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి, అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విద్యాసంస్థల లో మౌలిక వసతులు కల్పించాలని

ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థ పై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ప్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతుల ను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయుల ను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు.

ప్రైవేట్, కార్పొ రేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ, నిబంధన లను ఉల్లంఘిస్తు అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్ల అనేక బ్రాంచీల పేరిట పుట్టుకొస్తున్నాయని అన్నారు. ఈ- అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, టై, షూ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించు కోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ఈనెల 9వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

● సిఐటియు టౌన్ కన్వీనర్ బండారు శరత్ బాబు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 06,**కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు కోరారు. సిఐటియు పట్టణ కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి వైవి రామారావు అధ్యక్షత వహించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి బదులు 10 గంటల పని విధానం ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకు వచ్చిందని, తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని ఇటువంటి కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన కోరారు. జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని అన్నారు. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వి నర్సారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే జూలై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం విస్తృతమైనటువంటి కార్యక్రమాలు ప్రచారం జరుగుతోందని జులై 9 వ తారీకు జరిగే ర్యాలీని ఉద్యోగులు కార్మికులు సంఘటిత అసంఘటిత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్దం స్వామి, సిఐటియు నాయకులు పారేల్లి సంతోష్ కుమార్, కొలగాని రమేష్, నకరికంటి నాగరాజు, ఎస్ అజయ్ కుమార్ అప్పారి రాము, గుమ్మడి నాగరాజు, ఎస్ భూపేందర్, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 06,**భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు మాదిగ సంఘాల ఆధ్వర్యంలో అన్నగారిన కులాల హక్కుల కోసం శ్రమించిన మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్ ,సత్యనారాయణ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ "అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. నేడు బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని భద్రాచలం ప్రధాన కూడలి లో విగ్రహ ఏర్పాటు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు వలదాసి వెంకటమణ, ఇసంపల్లె ముత్యం, పేరాల వెంకటేశ్వర్లు, పిడియాల నాగ శ్రీను,సినిగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగానే లబ్ధిదారుల ఎంపిక.

- దళారుల మాటలకు మోసపోకండి.
- దశల వారీగా అర్హులందరికీ ఇళ్లు.
- కొన్ని సమస్యలున్నాయి పరిష్కరించండి.
- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 06,**కొత్తగూడెం : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగానే జరిగిందని, దశలవారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల తొలివిడతలో భాగంగా లబ్ధిదారులకు హక్కుపత్రాలు, నిర్వాసితులకు
పట్టాలు పంపిణీ కార్యక్రమం ఆదివారం కొత్తగూడెం క్లబ్లో మంత్రి చేతుల మీదుగా జరిగింది. ముందుగా
ఎంఎల్ఏ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సూచనల మేరకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు. తాము ఇళ్ళిపిస్తామంటూ ఎవరైన డబ్బులు డిమాండ్ చేస్తే ప్రజలు వెంటనే పోలీస్ కేసులు పెట్టాలని సూచించారు. పేదలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి
కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి మాటిచ్చారని, ఇక్కడే ముగ్గురు మంత్రులు ఉండటంతో అనుకున్నట్లుగా అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు ఉంటుందన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఏర్పాటు తో అభివృద్ధి మరింత
వేగం పుంజుకోనుందని, ఉద్యోగులకు కూడా హెర్ ఆర్ ఎస్ పెరుగుతుందని, అదే విధంగా టాక్సు
పెరుగుతాయని ప్రజలు భయపడుతున్నారని, ఒక్క రూపాయి కూడా టాక్స్ పెరిగే ప్రసక్తే లేదన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రజలకు మేలు చేసేందుకు కలిసిమెలిసి పనిచేద్దామని అనడంతో ఇప్పుడే కాదు రాబోయే రోజుల్లో సైతం కలిసిమిలిసే ఉంటాం అని మంత్రి ప్రక్క నుండి అనడంతో సభా ప్రాంగణంలో నవ్వులు పూశాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో కొన్ని సమస్యలున్నాయని, వాటిని మంత్రి పరిష్కరించాలని ఎంఎల్ఏ కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో చొరవచూపాలని, బిపిఎల్ కోటా క్రింది సాధారణ ధరలకు వారికి స్థలాలు కేటాయిస్తే మేలన్నారు. ఒకే ఇంట్లో రెండుమూడు కుటుంబాల వారు ఉంటున్నారని, స్లాబ్ ఉన్న ఇళ్లకు మరో ఇంటిని ఇచ్చే అవకాశం లేదనే నిబంధన ఉందని, కానీ కొడుకులకు వివాహం అయితే ఈ నిబంధనల వల్ల ఇబ్బంది ఉందని, దీనిని పరిగణలోనికి తీసుకుని వివాహమైన కుమారులుంటే వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరీ చేయాలన్నారు. ఇది సంగరేణి ఏరియా అని, సింగరేణి భూముల్లో చాలా కాలంగా పేదలు నివాసలు ఏర్పాటు చేసుకుని ఉన్నారని, కొందరు స్థలాలు ఆపుకున్నారని, అలాంటి వారు ఇల్లు నిర్మించుకోవాలంటే
క్రమబద్ధీకరణ కావాలని అంటున్నారని, అలాంటివారు కూడా ఇందిరమ్మ ఇళ్లను కట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాల్వంచలో జీవో 76 వలన ప్రతీ సారి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఇది ఇబ్బందిగా మారిందన్నారు. ఎన్నికల వచ్చినప్పుడు దానిని మ్యూట్ లో పెడుతున్నారని, ఎన్నికల తర్వాత
అన్మ్యూట్ చేస్తున్నారని చెప్పారు. దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని మంత్రి పొంగులేటిని కోరారు. దీంతో స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు వేదికపై నుండే హామీ ఇచ్చారు. సభా సమావేశం ప్రారంభానికి ముందు ఎంఎల్ఏ హాజరైన ప్రజల మధ్యలో కలియ తిరుగుతూ అందరినీ అప్యాయంగా పలుకరించి కరచాలనం చేశారు. ముందుగా ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి
మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ మేలు చేకూరుతుందని, ఎవ్వరూ ఎలాంటి నిరాశకు
గురికావాల్సిన పనిలేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలన్నీ విడతల వారిగా అందుతాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, కోనేరు చిన్న, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, లక్ష్మీ దేవిపల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం....

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- పారదర్శకంగా రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు
- మధిర ట్యాంక్ బండ్ సరస్సు వద్దచేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన
- మధిర మండలంలో పర్యటించి మధిర ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం., పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి మధిర, జూలై 6:**పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని, ప్రతి పేదవాడి సొంతింటి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర మండల కేంద్రంలో పర్యటించి మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పి.వి.ఆర్. ఫంక్షన్ హాల్ లో మధిర, ఎర్రుపాలెం,బోనకల్ మండలాలకు చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల సాకారం కావాలంటే ఇందిరమ్మ ప్రభుత్వం రావాలని నమ్మి మనకు అవకాశం అందించారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఒక్కో పేదవాడి ఇంటి కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని అన్నారు.
ప్రభుత్వం తొలి విడతలో 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ చేసి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. గతంలో చేసిన పాదయాత్రలో ప్రజల బాధను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో సొంత ఇంట్లో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం నెరవేరుస్తుందని అన్నారు.
93 లక్షల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వృద్ధులు, దివ్యాంగులకు ఫించన్, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, నిరుపేదల పిల్లలు నాణ్యమైన విద్య చదువుకునేందుకు యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.
రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిమితితో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి గురించి ఆలోచిస్తూ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.
2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని, రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత తొమ్మిది రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు.
గత ప్రభుత్వం విధ్వంసం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మధిర ప్రాంత ప్రజలకు గౌరవాన్ని తీసుకుని వచ్చే విధంగా పనిచేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు.
సొంతింటి నిర్మాణం చేసుకోవడం చాలా పవిత్రమైన కార్యక్రమమని, ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల సహాయాన్ని సద్వినియోగం చేస్తూ మంచి ఇండ్లు నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.
లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకుఉపయోగపడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తే గృహ ప్రవేశానికి కూడా తాను హాజరవుతానని డిప్యూటీ సీఎం తెలిపారు.
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన 1544 మంది నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను నేడు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందించడం సంతోషంగా ఉందని అన్నారు.
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వం నుంచి దశల వారీగా 5 లక్షల రూపాయలు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు.
ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా సమీప రీచ్ ల వద్ద నుండి అందిస్తున్నామని తెలిపారు. నిరుపేదలైన అర్హులకు దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రస్తుతం ఎవరికైనా రాని పక్షంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాబోయే రోజులలో మంజూరు అవుతాయని అన్నారు.
రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు ఇండ్లు, రేషన్ కార్డ్ వంటి సంక్షేమ పథకాలు అందాలని ఇందిరమ్మ ప్రభుత్వం తెచ్చు కున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ప్రాధాన్యత అందిస్తూ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని కూడా డిప్యూటీ సీఎం హయాంలో అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థుల కోసం పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, జాబ్ మేళా కార్యక్రమంలో స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.

**మధిర ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పనకు శంకుస్థాపన:**
అంతకుముందు మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులు మూడు కాటేజీ లు, బ్యాంకెట్ హాల్, రెస్టారెంట్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్కింగ్ ఏరియా వంటి అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టూరిజం ఎస్.ఈ. సరిత, జిల్లా టూరిజం అధికారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఓ మాస్టర్ మైండ్ ...!

- గిరి బిడ్డల విద్యా ప్రగతికి.
- ఉద్దీపకం బుక్స్ సక్సెస్.
- రెండవ విడత బుక్స్ రిలీజ్.
- పిఓ రాహుల్ పై ప్రశంసల జల్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 06,**
భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్ ది మాస్టర్ మైండ్ అనే చెప్పవచ్చు. గిరిజన ప్రాథమిక విద్యపై ఆయన స్ట్రాంగ్ ఫోకస్ పెట్టారు. ఈ దశలోనే సరైన పునాదులు పడాలని సమాలోచనలు జరిపారు. తత్ఫలితమే నూతన పుస్తకాల ఆవిష్కరణ. తొలి దశలో ప్రవేశపెట్టిన ఉద్దీపకం పుస్తకాలు భారీ సక్సెస్ అవ్వటంతో రెండవ దశ పుస్తకాలు రెడీ చేసి రిలీజ్ చేశారు. ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, అంతకు ముందు రోజు గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ తో కలిసి హైదరాబాదులో ఉద్దీపకం -2 బుక్స్ విడుదల చేశారు. ఇవి ఇక పిల్లలకు అందుబాటులోకి రానున్నాయి.

**ఉద్దీపకం పుస్తకాలు సక్సెస్**
భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో గిరిజన బాలబాలికల ఉజ్వల భవిష్యత్తుకు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ ఇదివరకే ఉద్దీపకం-1 వర్క్ బుక్కులను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే.గిరిజన విద్యాసంస్థల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన నేపథ్యంలో పిల్లలు చదువులో వెనుకబడి పోకుండా ఉండేందుకు పిఓ భారీగా కసరత్తులు చేశారు. కాస్త కష్టతరంగా ఉండే ఇంగ్లీషు,గణితంపై గిరిజన పిల్లలు పట్టు సాధించేందుకు 3,4,5 తరగతుల పిల్లలకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఉద్దీపకం పేరున పుస్తకాలను తయారు చేయించారు.
వీటిని అందుబాటులోకి తీసుకురావడంతో గిరిజన పిల్లలు ఆయా సబ్జెక్టులో చక్కగా రాణిస్తున్నారు. పునాది స్థాయిలోనే గట్టి విద్యను గిరిజన పిల్లలకు అందజేస్తున్నారు. కూడికలు,తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు తదితర వాటిని సులువుగా నేర్పిస్తున్నారు. పిల్లలు కూడా ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధిస్తున్నారు. ఇంగ్లీష్ భాషపై కూడా నైపుణ్యాలను పెంపొందించుకుంటున్నారు.
ఈ క్రమంలో ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో ఈ సంవత్సరం ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు,ఐటీడీఏ పీవో రాహుల్ ఉద్దీపకం -2 బుక్స్ కూడా రూపొందించి వాటిని పిల్లలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇది గిరి బిడ్డలకు ఎంతగానో ఉపకరించనున్నాయి.
భద్రాచలం ఐటీడీఏ పరిధిలో గిరిజన విద్యా సంస్థల్లో ఇప్పటికే కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామును రూపొందించి అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో అమలుకు ఆదర్శంగా నిలిచిన భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఉద్దీపకం పుస్తకాల ప్రయోగంలో కూడా భారీ సక్సెస్ సాధించారని చెప్పవచ్చు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పిఓ రాహుల్ నూతన పుస్తకాల రూపకల్పన పట్ల తీసుకున్న చర్యలను ప్రశంసిస్తున్నారు.

# బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించిన మహెూన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్.

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జూలై 06,**
పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహెూన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని, దివంగత బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేశారన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని కొత్వాల పిలుపునిచ్చారు.
కాంగ్రెస్ నాయకులు కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి కుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, వాసు మల్ల సుందర్రావు, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్, దాసరి యాకయ్య, మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిర డెయిరీ యూనిట్ ఏర్పాటుకు పక్కా కార్యాచరణ అమలు... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి రెండు గేదెలు కొనుగోలుకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలి
- ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేయాలి
- ఇందిరా డెయిరీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్ష చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/మధిర, జూలై - 06:**మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు గా చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణను వేగవంతం చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.
ఆదివారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ, సంక్షేమ శాఖ అధికారులతో ఇందిరా డెయిరీ ఏర్పాటు పై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఇందిరా మహిళా డెయిరీకి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పురోగతి పనుల వివరాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. ఇందిరా డెయిరీ పథకంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు పశువుల యూనిట్ గ్రౌండింగ్ కు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, రెండు గెదెలతో పాటు నాలుగు పాడి పశువులకు సరిపడ షెడ్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఇందిరా డెయిరీ సభ్యులకు అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న 20రోజుల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. 15రోజుల లోపు పూర్తి స్థాయిలో లబ్దిదారులను ఎంపిక ప్రక్రియను చేయాలని అన్నారు. పనులు వేగవంతం చేస్తూ గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ను ఆదేశించారు.
పాడి పశువుల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గెదేలు కొనుగొలు కమిటీ పాదర్శకంగా పనిచేయాలని, ఏలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాలను ఆరా తీసారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. యువతకు ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు కార్యచరణ అమలు చేసుకోవాలని సూచించారు. పథకం పకడ్బందీగా చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు వేగవంతం చేస్తూ ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.
ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పురేందర్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, మధిర వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయచంద్ర, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవంలో స్వయంగా 500 మొక్కలు నాటిన సింగరేణి సిఎండి ఎన్ బలరామ్.

- ప్రతి అడుగు పచ్చదనం నినాదంతో ముందుకు పోవాలని కోరిన చైర్మన్.
- చైర్మన్ తో కలిసి మరో 500 మొక్కలు నాటిన
- సింగరేణి అధికారులు ,ఉద్యోగులు ,కార్మిక నాయకులు.
- ఈ ఏడాది 45 లక్షల మొక్కలు నాటనున్నట్లు వెల్లడి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జులై 06,**రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రామగుండం -1 ఏరియాలో సింగరేణి సిఎండి ఎన్. బలరామ్ పార చేత పట్టుకొని స్వయంగా 500 మొక్కలు నాటి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. తెలంగాణ ట్రీ మ్యాన్ గా పేరు తెచ్చుకున్న ఎన్. బలరామ్ 2019 నుండి ఇప్పటి వరకు ఆయన సింగరేణి వ్యాప్తంగా 52 ప్రదేశాలలో స్వయంగా 19,570 మొక్కలను నాటగా అవి నేడు వనాలుగా పెరుగుతున్నాయి.

ఆదివారం నాటి కార్యక్రమంలో ఆయనతోపాటు ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఇంకా ఇతర అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కూడా పాల్గొని మరో 500 మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రతి అడుగు పచ్చదనం చేసేలా ప్రతి ఒక్కరూ తమకు గల ఖాళీ ప్రదేశాల్లో కనీసం మూడు మొక్కలను నాటాలని ,వాటిని పెంచాలని కోరారు. భావితరాలకు మన వారసులకు మనం ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని మొక్కలను పెంచి వారికి అందిస్తే అదే గొప్ప ఆస్తి అని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే 14 వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలను నాటిందని ,అవి నేడు పెద్ద వనాలుగా పెరుగుతున్నాయి అన్నారు. కాబట్టి సింగరేణి ప్రాంతాలు ఇతర ప్రాంతాల కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి ఉంటున్నాయని, ఇది కేవలం మొక్కలు నాటడం వలన మాత్రమే సాధ్యపడిందన్నారు. కొత్త గనులు ప్రారంభిస్తున్నప్పుడు, రోడ్ల విస్తరణ సందర్భంగా అక్కడ ఉన్న వృక్షాలను తొలగించాల్సి వచ్చినప్పుడు వాటిని నరికి వేయకుండా వాటిని ట్రాన్స్ లోకేషన్ పద్ధతిలో వేరేచోటికి తీసుకెళ్లి తిరిగి నాటడం జరిగిందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు వ్యక్తిగతంగా ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటుతూ వస్తున్నానని, తాను నాటిన మొక్కలు 40 మినీ వనాలుగా పెరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని ,ఇప్పటికే సుమారు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు.అన్ని ఏరియాల్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలని ఆయన కోరారు .

ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ ఒక సంస్థకు ఉన్నతాధికారిగా చైర్మన్ గా ఉన్న ఎన్. బలరామ్ స్వయంగా మొక్కలు నాటుతూ అందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ అధ్యక్షులు బి. మల్లేష్, ఏఐటియుసి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ , ఏరియా ఉన్నతాధికారులు ఎజెంట్స్ మేనేజర్లు, మరియు కార్మికులు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో జూలై 9న జాతీయ సమ్మెను జయప్రదం చేద్దాం

- కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాల్సిందే
- భారత కార్మికవర్గ ఐక్యపోరాటాల స్రవంతిలో భాగస్వామ్యులం అవుదాం
- ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జేఏసీ నేతలు బత్తినేని హనుమంతరావు,పిల్లి రమేష్,పిట్టల సుధాకర్ ల పిలుపు



**సికే న్యూస్ ప్రతినిధి** ఖమ్మం భారత కార్మిక వర్గ ఐక్య పోరాటాల స్రవంతిలో ఆర్టీసీ కార్మికులం అందరం భాగస్వామ్యులం అవుతామని,జూలై 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఆర్టీసీలో జయప్రదం చేద్దామని,కార్మిక హక్కులను,ఆర్టీసీలను పరిరక్షించుకుందామని ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) నాయకులు బత్తినేని హనుమంతరావు,పిల్లి రమేష్,పిట్టల సుధాకర్ లు పిలుపునిచ్చారు.

ఆదివారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం (ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యాలయం)లో గుండు మాధవ రావు,బూదాటి శ్రీనివాసరెడ్డి ల అధ్యక్షతన ఏర్పాటైన ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టియుసి అనుబంధం) రాష్ట్ర ప్రచార కార్యదర్శి బత్తినేని హనుమంతరావు,ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజినల్ కార్యదర్శి పిల్లి రమేష్,ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ లు మాట్లాడారు. భారతదేశంలో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు,సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం చట్టాల మార్పు పేరుతో నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించి భారత కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు కట్టుబానిసలుగా చేసే విధానాలను రూపొందిస్తోందని ఆరోపించారు.దేశంలో ఆర్టీసీలను రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు.తెలంగాణ ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టి సంస్థను క్రమంగా ప్రైవేటు ఆపరేటర్లకు అప్ప చెప్పాలని చూస్తున్నారని ఆరోపించారు.ఆర్టీసీలో కార్మికులపై పెంచిన పనిభారాలను తగ్గించాలని,కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని,ప్రజా రవాణారంగం ఆర్టీసీ ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికవర్గం మొత్తం జాతీయ సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్,ఎంప్లాయిస్ యూనియన్,స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ల నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు,బేతంపూడి బుచ్చిబాబు,దేశబోయిన జగన్నాథం,గుగ్గిళ్ళ రోశయ్య,బుగ్గవీట్టి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన...

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- నిరుపేదలకు 22 వేల 500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- మహిళలకు 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ
- 8 వేల కోట్ల రూపాయలతో యువ వికాసం పథకం అమలు
- ముదిగొండ మండలంలో పర్యటించి రోడ్డు అభివృద్ధి, లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ ముదిగొండ, జూలై- 06:** నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ముదిగొండ మండలంలో పర్యటించారు.

పెదమండవ గ్రామంలో 11 కోట్లతో చేపట్టిన పెదమండవ నుండి వల్లభి ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బాణాపురం గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం వనంవారి కిష్టాపురం లోని ఎస్.వి. కన్వెన్షన్ హాల్ లో 541 మంది ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కో నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లను 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు పాలన చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు అందించడంలో వైఫల్యం చెందారని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం నుంచి ఆదిలాబాద్ కు పాదయాత్ర నిర్వహించిన సమయంలో పేదలకు ఇచ్చిన మాట నేడు నెరవేరుస్తున్నామని అన్నారు. నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. గౌరవప్రదంగా గడిపేందుకు సొంతింటి అవసరం చాలా ఉందని అన్నారు.

తొలి ఏకాదశి వంటి పండుగ రోజు నాడు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి రూపాయి ఆదా చేస్తూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుదారు కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, అనారోగ్యంతో బాధపడే పేదల కోసం ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు చేశామని అన్నారు.

10 సంవత్సరాల పాటు గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించలేదని, ప్రజా ప్రభుత్వం సంవత్సరానికి 20 వేల కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, 5 సంవత్సరాల పాటు మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయనున్నట్లు అన్నారు.

మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణం చేసినా ఉచితంగా వెళ్ళే విధంగా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. పిల్లలకు ఆంగ్ల బోధన విధానంలో విద్య అందించేందుకు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ గృహాలకు సరఫరా చేస్తున్నామని అన్నారు.

21 వేల కోట్ల రూపాయలతో రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత 9 రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని, ఇప్పటివరకు మొత్తం 17 వేల 500 కోట్ల రూపాయలు అందించామని అన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.

గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

గిరిజనులకు ఇందిరా గిరి జల వికాసం పథకం క్రింద పోడు భూముల అభివృద్ధి, సోలార్ విద్యుత్ పానెల్స్ ఏర్పాటు చేశామని అన్నారు.

రెప్ప పాటు కూడా కరెంటు పోకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు ఇప్పటి వరకు 17 వేల 500 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 6 వేల కోట్లు చెల్లించామని అన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కారణంగా పేదలకు మిగులుతున్న డబ్బులు జాగ్రత్తగా జమ చేసుకుంటే పేదరికం తగ్గిపోతుందని అన్నారు. పేదలు సొంత ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునీ గృహ ప్రవేశానికి పిలిస్తే తప్పనిసరిగా వస్తామని అన్నారు.

లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకు ఉపయోగపడాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరుగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలు లేవు -పదవి విరమణలే



- మెడీ నేతృత్వంలో అలీన విధానానికి తిలోదకాలు
- సిపిఐ నగర మహాసభలో భాగం
- సిపిఐ జెండాను ఆవిష్కరించి సభను ప్రారంభించిన పువ్వాడ
- జెడ్పి సెంటర్ నుంచి భారీ ప్రదర్శన

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ పాలనలో రిటైర్మెంట్స్ తప్ప రిక్రూట్మెంట్స్ లేదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ఆరోపించారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాల కల్పన కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు దారాదత్తం చేయడంతో కోట్లాది మంది ఉద్యోగాలు కోల్పోయారని ఆయన తెలిపారు. సిపిఐ ఖమ్మం నగర ఐదవ మహాసభ ఆదివారం సెయింట్ మేరీస్ హైస్కూల్లో జరిగింది. సభకు ముందు నగరంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి మహాసభ ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా సిపిఐ సీనియర్ నాయకులు, ఖమ్మం మాజీ శాసన సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రభుత్వ రంగం నిర్వీర్యమైందని దేశ సంపదను ప్రైవేటుకు దారాదత్తం చేయడంలో మోడీ రికార్డు సృష్టించారని ఎద్దేవా చేశారు. అలీన విధానానికి కేంద్ర ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అడుగులకు మడుగులొత్తుతున్నారని, యుద్ధోన్మాదిగా వ్యవహరిస్తున్న ట్రంప్తో ప్రపంచానికి ఇబ్బందికర పరిస్థితులు దాపురించాయన్నారు. అటువంటి ట్రంపు మోడీ ఏజెంట్గా మారాడని హేమంతరావు విమర్శించారు. మోడీ పాలనలో కార్పొరేట్లు తప్ప సామాన్యులెవరు సుఖంగా లేరని పదేళ్లలో నిత్యావసర వస్తువుల ధరలు 114 శాతం పెరిగాయని తలసరి ఆదాయం తగ్గి ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నిరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లు దేశ ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే మోడీ విదేశీ పర్యటనలలో మునిగి తేలుతున్నాడని హేమంతరావు తెలిపారు. మతోన్మాద బిజెపితో దేశ భవిష్యత్తుకు ప్రమాదమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి 18 మాసాలు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, హామీల అమలుకు వెంటనే పూనుకోవాలని హేమంతరావు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్కు సిపిఐ కట్టుబడి ఉందన్నారు. బిజెపి అధికారం కోసం కలలు కంటుందని. చైతన్యవంతమైన తెలంగాణలో బిజెపి కల నెరవేరదన్నారు. పట్టణీకరణ పెరుగుతుందని పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని కోరారు. కమ్యూనిస్టుల కారణంగానే ఖమ్మంకు ప్రశాంత నగరంగా పేరు వచ్చిందని హేమంతరావు తెలిపారు. పార్టీ విస్తరణే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు.

**సంక్లిష్ట స్థితిలో దేశ రాజకీయాలు : పువ్వాడ**

సంక్లిష్ట స్థితిలో దేశ రాజకీయాలు ఉన్నాయని ఈ స్థితిలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. దేశ సంపద కొందరి చేతుల్లో పోగుపడుతుందని ఇది అత్యంత ప్రమాదకరమన్నారు.

మహాసభలో ప్రారంభ ఉపన్యాసం చేసిన పువ్వాడ మాట్లాడుతూ కమ్యూనిస్టులు బలపడితే సమాజానికి శ్రేయస్కారమన్నారు.

బలపడేందుకు మహాసభల్లో కార్యాచరణ రూపొందించుకోవాలని పువ్వాడ సూచించారు. యువతరానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఖమ్మం నగర కార్యదర్శి ఎస్కె జానిమియా ఆహుతులను వేదిక పైకి ఆహ్వానించారు. ఈ మహాసభలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏరియా కార్యదర్శులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మినారాయణ, తాటి నిర్మల, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, మోహన్రావు, జాకీర్ తదితరులు పాల్గొనగా మహాసభకు వరదా నర్సింహారావు, కె. సతీష్రెడ్డి, నామ విజయ్కుమార్, ఆముదాల వెంకన్న అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.

**భారీ ప్రదర్శన :**

సిపిఐ నగర మహాసభలను పురస్కరించుకుని ఆదివారం అంబేద్కర్ సెంటర్ నుంచి ముస్తఫానగర్ సెంటర్, సెయింట్ మేరీస్ హైస్కూల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. కోలాట, డప్పు దళాల ప్రదర్శన ముందు భాగంలో నడువగా వందలాది మంది. సిపిఐ కార్యకర్తలు ప్రదర్శనలో పాల్గొన్నారు. సిపిఐ ప్రదర్శనతో బోనకల్ రోడ్డు అరుణ పతాక రెప రెపలతో కొత్త శోభను సంతరించుకుంది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరభద్రాచారి కి వైద్య పండిత" బిరుదు ప్రధానం

- పారంపర్య వైద్య లో ఘనత సాధించిన ఖమ్మం వాసి రామడుగు వీరభద్రాచారి



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం జూలై 6:** ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారి కి "వైద్య పండిత" బిరుదు లభించింది.

తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం ప్రధమ వార్షికోత్సవం, నిరంతర పారంపర్య ఆయుర్వేద వైద్య విజ్ఞాన సదస్సు జూలై 4,5,6 తేదీలలోయాదగిరి గుట్టలోని అఖిల భారత పద్మ శాలి అన్న సత్రంలో సంఘం అధ్యక్షులు దొంత యాత్రి మహర్షి అధ్యక్షతన జరిగాయి.

ఈ సందర్భంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు,జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం కార్యవర్గ సభ్యులు తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం గౌరవ సలహాదారు వైద్య రామడుగు వీరభద్రాచారి

గత 45 సంవత్సరాలనుండి పారంపర్య ఆయుర్వేద వైద్యునిగా అనుభవం సంపాదించుకుని వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు వైద్య సేవలందిస్తున్నందుకు గాను గౌరవ పురస్కారం "వైద్య పండిత" బిరుదును పారంపర్య వైద్యమహా సంఘం తెలంగాణా అధ్యక్షులు దొంత యాత్రి మహా రుషి, ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం,గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రాజు ,ప్రముఖ పారంపర్య వైద్యులు జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం ఉపాధ్యక్షులు ఎండి.జమాల్ ఖాన్ చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. వీరభద్రాచారి ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ, జాతీయస్థాయిలోను అనేక పురస్కారాలను అందుకున్న విషయం తెలిసిందే.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం గౌరవాధ్యక్షులు చంద్రశేఖరరాజు,

తెలంగాణా సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ పంతులు రఘుపతి,స్థానిక శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ,

ఏపి,తెలంగాణా, కేరళ,

కర్ణాటక,తమిళనాడు ఛత్తీస్ ఘడ్,జార?ండ్ తోపాటు పలు రాష్ట్రాలనుండి పారంపర్య వైద్యులు,వైద్య పండితులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సుకు హాజరయ్యారు. వీరభద్రాచారి కి "వైద్య పండిత బిరుదు" సాధించటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. తను చేసిన కృషికి లభించిన గౌరవానికి వీరభద్రాచారి అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# మారలేదుగా అంతేనా?

వైసీపీలో నాయకత్వంపై నేతలకు ఇంకా నమ్మకం కలగడం లేదు. జనంలో పార్టీ పట్ల కొంత పాజిటివ్ వేవ్స్ కనిపిస్తున్నా అది నిలబెట్టుకుంటారన్న నమ్మకం నేతలకు లేదు. అందుకు నాయకత్వ వైఖరి కారణం. జగన్ ఇంకా తన పాత వైఖరిని అవలంబిస్తున్నారు. కోటరీ మధ్యనే ఆయన ఇంకా కూరుకుపోయి ఉన్నారు.అనేక మంది నేతలు కోటరీపై విమర్శలు చేస్తూ బయటకు వెళ్లిపోయాని జగన్ తీరు మారలేదని అంటున్నారు. అందుకు కారణం వారిని జగన్ బలంగా నమ్మడమేనని, అంతకు మించి వారి చేతుల్లో జగన్ ఉన్నారని నేతలకు స్పష్టమయింది. అందుకే నేతలు గతంలో మాదిరిగా ఉత్సాహంగా జగన్ పిలుపు నిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని అంటున్నారు.

**వాస్తవ పరిస్థితులు...**

జగన్ చుట్టూ ఇంకా కోటరీ చుట్టుముట్టి ఉందని, దాటిని దాటుకుని వెళ్లి వాస్తవ పరిస్థితులు చెప్పేందుకు వీలు కలగడం లేదంటున్నారు. తమ నియోజకవర్గాలు మాత్రమే కాదు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులతో పాటు నేతలపై నమోదవుతున్న కేసులు ఒకవైపు పార్టీకి దూరం చేస్తుంటే మరొక వైపు కోటరీ తో జగన్ కు, లీడర్లకు మధ్య గ్యాప్ పెరిగిందంటున్నారు. పార్టీకి నాయకత్వం వహించేవారు జనంలో నిత్యం తిరిగే నేతల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. దానికి అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకోవడానికి వీలుంటుంది. కానీ జగన్ నిర్వహిస్తున్న సమావేశాలన్నీ ఏకపక్షంగా సాగుతున్నాయన్నది ఎక్కువ మంది నాయకుల అభిప్రాయం.

**సీనియర్ నేతల సలహాలు...**

వైసీపీలో సీనియర్ నేతలకు కొదవ లేదు. రాజకీయ అనుభవం ఉన్నవాళ్లున్నారు. దశాబ్దాల నుంచి రాజకీయాలను ఒడిసిపట్టిన నేతలను కూడా జగన్ ఉపయోగించుకోవడం లేదంటున్నారు. సీనియర్ నేతలు అని కూడా చూడకుండా తాను చెప్పిందే వినాలని, కోటరీ చెప్పిన మాటలనే సమావేశాల్లో జగన్ చెబుతుండటంతో నేతలు చేష్టలుడిగి చూస్తున్నారు. గత ఎన్నికల్లో ఇంత దారుణంగా దెబ్బతిన్నప్పటికీ, కేవలం పదకొండు సీట్లకే పరిమితమయినా దానిపై కనీసం సమీక్షలు చేయకుండా, కారణాలు అన్వేషించకుండా భవిష్యత్ లో ఏం చేయాలన్న దానిపై సీనియర్ నేతలతో చర్చించకుండా కార్యక్రమాలను ప్రకటించడం పట్ల కూడా పలువురు నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**వ్యతిరేకతపైనే...**

ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, నాలుగేళ్లలో మరింత వ్యతిరేకత పెరిగి వైసీపీ విజయం ఖాయమని జగన్ అనుకుంటున్నారే తప్పించి ఫీల్డ్ లెవెల్లో పరిస్థితులను తెలుసుకుని దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలన్న ధ్యాస కనిపించడం లేదని నేతలు వాపోతున్నారు. అందుకే దాదాపు ఎనభై శాతం మంది నేతలు కోటరీకి భయపడి అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తూ, సమావేశాల్లో జగన్ చెప్పిన దానికి తలూపి వస్తున్నారని అంటున్నారు. నిజానికి గత వైసీపీ హయాంలో చేసిన తప్పులను తెలుసుకుని తిరిగి తాము అధికారంలోకి వస్తే వాటిని అమలు చేయమని ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన సమయంలో అధికార పార్టీ వ్యతిరేకతపైనే జగన్ ఆధారపడి ముందుకు వెళుతున్నారంటున్నారు. అదే ఇప్పుడు ఫ్యాన్ పార్టీలో హాట్ టాపిక్ గా మారింది.

# వర్షాలు పడుతున్నాయి.. జ్వరాలు, జలుబు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటీ



వర్షాకాలం వచ్చేసింది. ఇప్పుడిప్పుడే చిన్న జల్లులు కాస్తా.. వర్షాలుగా మారుతున్నారు. ఈ కాలంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. వాతావరణంలో మార్పులు కూడా రావచ్చు. ఫ్లూ, దగ్గు, జలుబు లాంటి ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా వర్షాకాలంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. వాటిని నివారించేందుకు చిట్కాలు కూడా చాలానే ఉన్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు, జలుబు మినహా దాదాపు ప్రతిదీ రుతుపవనాల్లో ఆహ్లాదకరంగా ఉంటుంది. వేడి, తాజా అనుభూతి నుంచి ఉపశమనంతో పాటు, రుతుపవనాలు ఈ వ్యాధులకు కారణమయ్యే చాలా సూక్ష్మజీవులను కూడా తీసుకువస్తాయి. వైరల్ జ్వరం అంటువ్యాధి, జ్వరం, సాధారణ ఫ్లూ, కడుపు సమస్యలు, స్వైన్ ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లకు ఈ కాలం మరింత దోహదం చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్ అత్యంత సాధారణ లక్షణం జ్వరం. జ్వరం అనేది సాధారణంగా మీ శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్‌లను అరికట్టడంలో సహాయపడే కొన్ని ప్రభావవంతమైన చిట్కాలేంటో ఇప్పుడు చూద్దాం.

**1. పరిశుభ్రత**

సరైన పరిశుభ్రత పాటించడం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. భోజనానికి ముందు, తర్వాత, తుమ్ములు, దగ్గు, పెంపుడు జంతువులు, తోట పని, వాష్‌రూమ్‌ని ఉపయోగించడం లాంటి పనులు చేయడం సాధారణమైన విషయమే. కాబట్టి తినే ముందు, తర్వాత మీ చేతులను కడుక్కోవడం మర్చిపోకండి. అలాగే, బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా ఉండటానికి మీరు మీ గాయాలు కాకుండా చూసుకోండి.

**2. ఇంట్లో వండిన ఆహారాన్ని తినండి**

మీరు తినే ఆహారమే,, మీకు వైరస్‌లు, ఇన్‌ఫెక్షన్‌లను కలిగిస్తుందన్న విషయం మర్చిపోకండి. వర్షాకాలంలో మీ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినడం మంచిది. ఈ కాలంలో బయటి ఆహారాన్ని తినడం మానుకోండి. ఇది చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేయడంతో అపరిశుభ్ర వాతావరణంలో ఉండిపోయే అవకాశం ఉంది. వర్షాకాలంలో కట్ చేసిన పండ్లు, కూరగాయలను తినకుండా ఉండాలని కూడా సలహా ఇస్తారు.

**3. హైడ్రేటెడ్ గా ఉండండి**

మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం అనేది మెరుగైన ఆరోగ్యానికి ఉత్తమ చిట్కా. ఇది ఎల్లప్పుడూ మీకు అనుకూలంగా పని చేస్తుంది. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతే కాకుండా ఇది వ్యాధులు రాకుండా చేస్తుంది, బరువు తగ్గడానికి సహాయం చేయడంతో పాటు, హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల జెర్మ్స్, ఇన్ఫెక్షన్‌లతో పోరాడడంలో సహాయపడుతుంది.

**4. బాగా నిద్రపోండి**

ఆరోగ్యకరమైన రోగనిరోధక శక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల నిద్ర లేమికి దారి తీయవచ్చు. తద్వారా మీరు అలసిపోయినట్లు, అలసటతో ఉంటారు. ఇది మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

**5. కలుషితమైన నీటికి దూరంగా ఉండండి**

హైడ్రేటెడ్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం.

**6. వంట చేయడానికి ముందు పండ్లు, కూరగాయలను కడగాలి**

సీజన్‌తో సంబంధం లేకుండా ఇది ఎప్పుడూ పాటించాల్సిన ఒక ముఖ్యమైన చిట్కా. వంట చేయడానికి ముందు, కూరగాయలు, పండ్లను బాగా కడగాలి. పండ్లు, కూరగాయలు మీ దగ్గరకు వచ్చే కన్నా ముందు, అవి దుమ్ము, ధూళి, హానికరమైన బ్యాక్టీరియాకు గురవుతాయి. ఇవి వైరల్ జ్వరం, ఇన్ఫెక్షన్‌లను కలిగిస్తాయి.

**7. జలుబు లేదా జ్వరంతో బాధపడుతున్నప్పుడు పంచుకోవడం మానుకోండి**

పైన చెప్పినట్లుగా, వైరల్ జ్వరం అంటువ్యాధి. మీరు ఇప్పటికే ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లయితే లేదా జలుబు లేదా దగ్గుతో బాధపడుతుంటే, మీ ఆహారం, పానీయాలను ఎవరితోనూ పంచుకోవద్దు. వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తిగా మారడానికి కొన్ని సూక్ష్మక్రిములు మాత్రమే అవసరం.

**8. నివారణ కంటే నివారణ ఉత్తమం**

వర్షాకాలంలో మిమ్మల్ని మీరు రక్షించుకోండి. వేడి సూప్‌లు, పులియబెట్టిన ఆహారాలు, ఎండిన పండ్లు, గింజలు, ఆకు పచ్చని కూరగాయలు వంటి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలతో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోండి. ఫ్లూ వ్యాక్సిన్‌ని పొందండి. మీ చుట్టూ ఉన్న ఇతరులను కూడా అదే విధంగా చేయమని ప్రోత్సహించండి.

# బరువు తగ్గాలి... లేకపోతే ఎన్ని సమస్యలో!

**200 కోట్లకు చేరువలో అధికబరువుతో బాధపడుతున్న వారి సంఖ్య**

**650 మిలియన్ల మంది ఊబకాయులే!**

**హార్ట్ డిసీజ్ లు, క్యాన్సర్లకు అధికబరువుతో లింకు**

**ఊబకాయులను వెంటాడే మధుమేహం!**

ఒబేసిటీ... అదే స్థూలకాయం! ప్రపంచవ్యాప్తంగా అనేకమందిని వేధిస్తున్న సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం 2016 నాటికి ప్రపంచంలో 1.9 బిలియన్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 2021 గణాంకాల ప్రకారం వారిలో 650 మిలియన్ల మంది ఊబకాయులేనట. 18 అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో అధికబరువు, ఊబకాయంతో బాధపడుతున్నవారిని పరిగణనలోకి తీసుకుని డబ్ల్యూహెచ్ఓ ఈ నివేదిక రూపొందించింది. ఊబకాయం నివారణ, ఊబకాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య సంస్థ తాజాగా కార్యాచరణ రూపొందింది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 30 పాయింట్లు దాటితే వారిని ఊబకాయులుగా పరిగణిస్తారు. బీఎంఐ 25 పాయింట్ల నుంచి 30 పాయింట్ల మధ్య ఉంటే వారిని అధిక బరువుతో బాధపడుతున్నవారిగా భావిస్తారు. ఒబేసిటి బాధితులు బయటకు కనిపించని జబ్బుల బారినపడే ముప్పు అధికం అని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ఊబకాయం వల్ల శరీరంలోని అవయవాలు, కీలక వ్యవస్థలు ప్రభావితం అవుతాయి. ముఖ్యంగా, గుండెను ఇది బాగా దెబ్బతీస్తుందట. 2012లో చోటు చేసుకున్న హృద్రోగ, స్ట్రోక్ మరణాల్లో అత్యధికులు ఒబేసిటీతో బాధపడుతున్నవారేనని వెల్లడైంది. అధిక బీఎంఐ కలిగివున్న వారిలో కార్డియోవాస్కులార్ వ్యాధులు గుట్టుచప్పుడు కాకుండా పెరిగిపోతున్నట్టు గుర్తించారు. అంతేకాదు, ఈ ఒబేసిటీ రక్తంలో చక్కెర స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది జీవక్రియలను అస్తవ్యస్తం చేయడం వల్ల మధుమేహం బారినపడే అవకాశాలు అత్యధికంగా ఉంటాయి. నడుం చుట్టూ ఉండే అదనపు కొవ్వు కారణంగా శరీరం ఇన్సులిన్ కు స్పందించే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దాంతో కొవ్వులను, కార్బోహైడ్రేట్లను ప్రాసెస్ చేసే శక్తి తగ్గిపోతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి.



అంతేకాదు, అధిక బరువు, ఊబకాయం వల్ల శరీరంలోని ఎముకలు, కీళ్లపై అధిక భారం పడుతుంది. ఒబేసిటీ ఉన్నవారు ఆస్టియో ఆర్థ్రయిటిస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా, ఒబేసిటీ వల్ల అనేక శరీర భాగాల్లో క్యాన్సర్ కారక కణజాలం పెరుగుతుంది. ఐసోఫేగస్, పేంక్రియాస్, పెద్ద పేగు, పురీషనాళం, రొమ్ము, కిడ్నీ, గాల్ బ్లాడర్, గర్భకోశ క్యాన్సర్లకు ఒబేసిటీకి సంబంధం ఉన్నట్టు అనేక పరిశోధనల్లో వెల్లడైంది. అటు, మహిళల్లో గర్భధారణ, ప్రసవం తదితర అంశాలను కూడా ఊబకాయం ప్రభావితం చేస్తుంది. గర్భం నిలవకపోవడం, గర్భవతుల్లో కనిపించే మధుమేహం, ప్రీఎక్లాంప్సియా వంటి దుష్పరిణామాలు కలుగుతాయి. అధికబరువు, ఒబేసిటీ బాధితులు శ్వాస సంబంధ సమస్యలతోనూ బాధపడుతుంటారు. వీరిలో పేరుకుపోయిన కొవ్వులు హృదయ కుహరం సరళతను తగ్గిస్తాయి. ఊపిరితిత్తులకు అనుసంధానమైన శ్వాసనాళాలను కుచించుకుపోయేలా చేస్తాయి. ఊబకాయం తగ్గించుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం సులువైన మార్గాలు. చక్కెర, కొవ్వు ఉంటే ఆహారం పరిమితంగా తీసుకోవాల్సి ఉంటుంది. పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, శుద్ధి చేయని ఆహార పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్ కు దూరంగా ఉండాలి.

## ఆకాంక్ష శర్మ తన గ్లామర్ డోస్ పెంచింది



# ఖైదీ2లో దిల్లీకి భార్యగా ఆ స్టార్ హీరోయిన్?





కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఖైదీ సినిమా ఎంత పెద్ద హిట్టైందో తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్ గా ఖైదీ2 రాబోతుండగా, ఆల్రెడీ ఆ మూవీ కోసం ఆడియన్స్ ఎంతో ఎగ్జైటెడ్ గా ఉన్నారు. అయితే ఖైదీ2 లో సౌత్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి నటించే అవకాశాలున్నట్టు వార్తలు వస్తుండటంతో ఖైదీ2 పై ఉన్న అంచనాలు ఇంకాస్త పెరిగాయి.

అనుష్క ఖైదీ2 లో నటిస్తుందని వార్త అలా వచ్చిందో లేదో వెంటనే ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అయిపోయింది.

ఖైదీ2లో అనుష్క దిల్లీ భార్యగా మరింత పవర్‌ఫుల్ రోల్ లో నటించనుందనే వార్త ఇప్పుడు కోలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. అయితే ఇన్ని వార్తలొస్తున్నప్పటికీ ఈ విషయంలో నిర్మాతల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వచ్చింది లేదు.

కాబట్టి ఖైదీ2లో అనుష్క నటిస్తుందనే వార్త ఇప్పటికైతే కేవలం ఊహాగానాలు మాత్రమే. ఖైదీ2లో అనుష్క క్యారెక్టర్ చాలా స్పెషల్ గా ఉండటంతో పాటూ, ఆ క్యారెక్టర్ కేవలం సపోర్టింగ్ రోల్ లా ఉండదని మొదట్లో వార్త రాగా, తర్వాత ఆ న్యూస్ వైరలైంది. అనుష్క మాత్రమే కాదు, ఖైదీ2లో మరికొన్ని క్యామియోలు కూడా ఆడియన్స్ ను ఆశ్చర్యపరచనున్నట్టు తెలుస్తున్నాయి.

లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ఖైదీ2 సినిమాలో విక్రమ్, రోలెక్స్ గా కమల్ హాసన్, సూర్య కూడా జతకట్టే అవకాశాలున్నట్టు టాక్ వినిపిస్తోంది. నిజంగానే వీరంతా ఖైదీ2 లో నటిస్తే ఈ సినిమా సౌత్ ఇండియన్ సినిమాలోనే అతి పెద్ద సినిమాగా మారే అవకాశముంది. అయితే అనుష్క, కార్తీ కలిసి స్క్రీన్ ను షేర్ చేసుకోవడం ఇది మొదటిసారేం కాదు.

గతంలో వీరిద్దరూ కలిసి అలెక్స్ పాండియన్ లో నటించారు. ఆ తర్వాత కార్తీ నటించిన శకుని, ఊపిరి సినిమాల్లో అనుష్క స్పెషల్ క్యామియో చేశారు. ఇప్పుడు ఖైదీ2లో వీరిద్దరూ కలిసి నటిస్తే అది సినిమాకు మంచి హైప్ ను తీసుకురాగలదు. అయితే అనుష్క ఖైదీ2 చేస్తున్నారా లేదా అనేది మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు క్లారిటీ రాదు. అనుష్క ఖైదీ2 చేసినా చేయకపోయినా ఆమె కెరీర్ మాత్రం చాలా స్ట్రాంగ్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఘాటి చేస్తున్న అనుష్క ఆ సినిమాను జులై 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ గా రాబోతున్న ఈ సినిమాలో అనుష్క క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుందని ఆల్రెడీ రిలీజైన టీజర్ చూస్తుంటే తెలుస్తోంది. ఘాటితో పాటూ మలయాళ సినిమా కథనర్ లో కూడా అనుష్క ఓ కీలక పాత్ర చేస్తున్నారు.

## పాలక్ తివారీ తన స్టైల్‌పై గందరగోళం లో ఉన్నారు



# నాని డెసిషన్ మేకింగ్ అంటే ఇదే..!



న్యాచురల్ స్టార్ నాని సినిమాల విషయంలో పర్ఫెక్ట్ డెసిషన్ మేకింగ్ ఉంటుందని మరోసారి ప్రూవ్ అయ్యింది. రీసెంట్ గా రిలీజైన నితిన్ తమ్ముడు సినిమాను డైరెక్టర్ శ్రీరామ్ వేణు ముందు నానికే వినిపించాడట. ఐతే నాని ఇతర సినిమాల కమిట్ మెంట్ వల్ల ఆ ప్రాజెక్ట్ వదులుకోవాల్సి వచ్చిందని వార్తలు వచ్చాయి. ఐతే నాని నిజంగానే సినిమాల బిజీ వల్ల వదులుకున్నాడా లేదా మరో కారణం ఏదైనా ఉందా అన్నది విశ్లేషిస్తున్నారు.నానితో శ్రీరాం వేణు ఆల్రెడీ M.C.A సినిమా చేశాడు. ఆ డైరెక్టర్ మీద నమ్మకం ఉంటుంది. కానీ ఈసారి తమ్ముడు కథను స్పెషల్ గా ఒక పూట మాత్రమే నడిచే కథనంగా.. పక్కా గ్రిప్పింగ్ తో తీయాల్సి ఉంటుంది. బహుశా నాని ఇక్కడే డైరెక్టర్ మీద అంత కాన్ఫిడెంట్ గా ఉండకపోవచ్చు. దానివల్లే సినిమా ఓకే చేసుండక పోవచ్చని చెప్పుకుంటున్నారు. నాని కాదన్న తర్వాత తమ్ముడు సినిమాలోకి నితిన్ వచ్చాడు. తీరా సినిమా రిలీజ్ అయ్యాక చూస్తే రిజల్ట్ తేడా కొట్టేసింది. ఐతే కథ చెప్పినప్పుడు నానికి నచ్చినా డేట్స్ అడ్జెస్ట్ కాకనే ఈ ప్రాజెక్ట్ వదులుకున్నాడని చెప్పినా సినిమా ఫలితం చూసి ఇది వర్క్ అవుట్ కాదని నాని కావాలనే వదులుకున్నాడని అంటున్నారు. మరి వీటిలో ఏది నిజం.. ఏది వాస్తవం అన్నది పక్కన పెడితే నాని కావాలని అలా చేసినా.. లేదా యాదృశ్చి కంగా జరిగినా సరే నాని డెసిషన్ మేకింగ్ ని సూపర్ అనేస్తున్నారు ఆడియన్స్. నాని కి కథ నచ్చింది కానీ ఆయన చేయడం కుదరల్లేదు అని నితిన్ టేకప్ చేశాడు. చూస్తే అతని శ్రమ.. సినిమా కోసం పడిన కష్టం అంతా వృధా అయ్యింది. సినిమా రిలీజ్ ముందు ప్రమోషన్స్ లో దిల్ రాజు చాలా కాన్ఫిడెంట్ గా తమ్ముడు ఆడియన్స్ ని అలరిస్తుందని అన్నారు. కానీ రిజల్ట్ చూసి ద దిల్ రాజు డెసిషన్ మేకింగ్ లో కూడా మార్పులు చేసుకోవాలని ప్రూవ్ అయ్యింది. నాని తమ్ముడు చేసి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో కానీ అతను కాదనడం నితిన్ చేయడం సినిమా ఇలా నిరాశ పరచడం చూసి షాక్ అవుతున్నారు. తమ్ముడు ఫలితం ఇలా ఉంటే నితిన్ తో దిల్ రాజు నెక్స్ట్ ఎల్లమ్మ అంటూ మరో భారీ సినిమా చేస్తున్నాడు. కచ్చితంగా ఈ సినిమా ఎఫెక్ట్ దాని మీద కూడా పడే ఛాన్స్ లేకపోలేదు.